## టీఎస్ సెట్ రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలి



ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 10: ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఈ మేరకు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెట్ అర్హత పరీక్షకు హాజరుకాబోయే విద్యార్థుల నుంచి అధిక ఫీజులు చేయడం అన్యాయమన్నారు. జనరల్ కేటగిరీకి రూ.2వేలు, బీసీలకు రూ.1500, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌లకు రూ.1000 ఫీజు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ ఉద్యోగ భర్తీకి సన్నద్ధమవుతూ భారీగా ఖర్చు చేస్తున్న తరుణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఎస్. నాగేశ్వరరావు, సుమంత్, రుక్మత్ పాషా, కోటేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదు

మారేడ్‌పల్లి, మే 10: కంటోన్మెంట్ ప్రాంతంలో బీజేపీ నాయకులు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని , ఈ ఎన్నికల్లో బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు రావని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఎబెల్, ప్రధాన కార్యద ర్శి సంకి రవీందర్‌లు అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ లక్ష్మీనగర్ లోని వికాస్ మంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ....కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి బీజేపీ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే మన ప్రాంతం అభివృద్ధిలో మరింత వెనుకబడి పోతుందన్నారు.

# మోసాల కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- మరోసారి నమ్మి మోసపోవద్దు
- కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితకు

### మద్దతుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి ప్రచారం

కంటోన్మెంట్, మే 10: అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, మళ్లీ దొంగ హామీలతో వస్తున్న ఆ పార్టీని తరిమికొట్టాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మన కోసం, మన అభివృద్ధి కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. శుక్రవారం ఆరో వార్డులోని మహాత్మానగర్‌లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌తో కలిసి మర్రి రాజశేఖర్‌రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. స్థానిక బస్తీవాసులను ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ఎమ్మెల్యే సాయన్న బిడ్డను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. 30ఏండ్లుగా కంటోన్మెంట్ ప్రాంతమే తన కుటుంబంగా బతికిన సాయన్నను గుర్తు చేసుకుని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే కంటోన్మెంట్ అభివృద్ధి పథంలో నడిచిందని, నివేదితను గెలిపిస్తే బస్తీవాసుల బతుకుల్లో వెలుగులు నింపుతారని స్పష్టం చేశారు. అదేవిధంగా మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని సైతం గెలిపించుకుంటే పార్లమెంట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాలను దక్కించుకోవచ్చని చెప్పారు.



మహాత్మానగర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత



బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు మద్దతుగా కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ సమీపంలో ఓటును అభ్యర్థిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి




ఆరో వార్డులోని ముస్లిం మహిళకు కరపత్రం అందజేస్తూ ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, పాండుయాదవ్‌లు



మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సతీమణి స్వర్ణను మారేడ్‌పల్లిలోని తన నివాసంలో కలిసి ఓటు అడుగుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత



న్యూ బోయిన్‌పల్లి శివాలయం వీధిలో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



బన్సీలాల్‌పేట్‌లో మసీదు వద్ద



సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా అమీర్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న గుడిగె శ్రీనివాస్‌యాదవ్



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

కంటోన్మెంట్ ఒకటో వార్డు పెన్షన్‌లైన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇస్మాయిల్ భాయ్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు. – కంటోన్మెంట్, మే 10



కంటోన్మెంట్ ఐదో వార్డులో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, రావుల సతీష్, అశోక్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. – మారేడ్‌పల్లి

## మోదీ ఒరిజినల్ ఓబీసీ కాదు

ఉస్మానియా యూనివర్సిటీ: ప్రధాని నరేంద్ర మోదీ ఒరిజినల్ బీసీ కాదని, స్వార్థ రాజకీయాల కోసం బీసీ కార్డు వాడుతున్నాడని టీ.పీసీసీ అధికార ప్రతినిధి దయాకర్ మండిపడ్డారు. మోదీ బీసీ కులంలో చేరి ఇరవై ఏండ్లు అవుతుందని ఆరోపించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దయాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం పరిరక్షించాలంటే దేశంలో బీజేపీ అధికారంలోకి రాకూడదన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా విద్యార్థులు, నిరుద్యోగులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.






# పద్మారావుగౌడ్‌ను మెజార్టీతో గెలిపించాలి

సికింద్రాబాద్/ఉస్మానియా యూనివర్సిటీ /అడ్డగుట్ట/బేగంపేట్, మే 10 : భారత రాష్ట్ర సమితి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ప్రచారం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని చిలకలగూడ బడి మజీద్ మహిళా ప్రేయర్ హాల్ దగ్గర ముస్లిం మహిళలను ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదని కాంగ్రెస్ పార్టీ వారెంటీ లేని గ్యారెంటీలా పేరుతో మోసం చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి పద్మారావు గౌడ్‌కు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**మాణికేశ్వరీనగర్‌లో..**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పద్మారావుగౌడ్‌కు మద్దతుగా తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి మాట్లాడుతూ పద్మారావును ఆయన సొంత నియోజకవర్గమైన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కట్టబెట్టాలని పిలుపునిచ్చారు.

**గడప గడపకు రాసూరి సునీత ప్రచారం**

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ డివిజన్ పరిధిలోని వై జంక్షన్, కిందిబస్తీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేసి ఓటును అభ్యర్థించారు. ప్రజలు ఆలోచించి తెలంగాణ అభివృద్ధికి పాటుపడే వారికే ఓటేయాలని కోరారు.

**పద్మారావుగౌడ్ గెలుపు ఖాయం**

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. బేగంపేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పద్మారావుకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి పద్మారావుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, అక్బర్, మోహినుద్దీన్,నసీంభాను పాల్గొన్నారు.



సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ , ప్రచారంలో పాల్గొన్న పజ్జన్న బలగం




మెట్టుగూడలో వృద్ధురాలిని పలకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత





చిలకలగూడ బడి మసీదు వద్ద ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు



బేగంపేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి తదితరులు





బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ నాయకులు




భోలక్‌పూర్ బస్తీలో..





బోయిగూడ మసీదు వద్ద..



అన్నా విజయం మీదే..



ప్రచారంలో భాగంగా కారు గుర్తును చూపిస్తున్న దృశ్యం

## మైనార్టీల ప్రయోజనాలు కాపాడింది బీఆర్ఎస్సే

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, మే 10 : తెలంగాణ ఆవిర్భావం తరువాత కేసీఆర్ సారథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పని చేసిందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సనత్‌నగర్‌లోని జామా మసీదులో ప్రార్థనల అనంతరం బయటకు వస్తున్న ముస్లిమ్ సోదరులను సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. సనత్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న ముస్లిం కుటుంబాల్లో జరిగిన ఆడపిల్లల వివాహాలకు షాదీ ముబారక్, రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరపున పేద కుటుంబాలకు బహుమతులు, వృద్ధాప్య పెన్షన్లు, పేద విద్యార్థులకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ముస్లిం నివాసిత ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకొచ్చి జీవన ప్రమాణాలను పెంచేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు.



మసీదు వద్ద ముస్లింలను కలిసి ఓటు అడుగుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్








కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలో పలు కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి, తనను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రావు, నర్సింహ, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం

## అడ్డగుట్టలో కాంగ్రెస్ ప్రచారం



అడ్డగుట్ట, మే 10 : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ శుక్రవారం అడ్డగుట్ట డివిజన్‌లో పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ బస్తీలు, కాలనీల్లో తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేసి ఓటును అభ్యర్థించారు.